ప్రజాశక్తి

Vol. 2, no. 66

(Mar. 11, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 66

(Mar. 11, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

# ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2 ] బెజవాడ 11—3—47 మంగళవారం [ సంచిక 96

## కమలా రామస్వామిగారి విడుదల

తిరుచ్చూర్, మార్చి 8

వేలూరు స్త్రీల జైలులో డిటైన్ చేయబడిన కామ్రేడ్ కమలా రామస్వామిగారిని (కమ్యూనిస్టు) అనారోగ్య కారణాలచేత విడుదలచేస్తూ మద్రాసు ప్రభుత్వం ఆజ్ఞలు జారీచేసింది.

గర్భవతియైన ఈ కామ్రేడ్ ఆరోగ్యాన్ని గురించి మంత్రి ధాన్యంగారికి తెలియజేసినా చాల అవంతృప్తికరంగా జవాబిచ్చారు.

## దక్షిణ విశాఖ రైతునాయకుని అరెస్టు

కశింకోట, మార్చి 7

దక్షిణ విశాఖజిల్లా రైతుసంఘ సహాయ కార్యదర్శి, కామ్రేడ్ మంత్రిప్రగడ [illegible] నిన్న తెల్లవారుఝామున 4 గంటలకు [illegible] అరెస్టు చేయబడ్డారు.

# మదరాసు ప్రధాని ప్రకాశంగారి రాజీనామా

## కాంగ్రెస్‌కే అవమానం

### ఇది పౌరసత్వహక్కులను నాశనం చేస్తుంది

#### ప్రజారక్షణ బిల్లుపై కౌన్సిల్‌లో చర్చ

మద్రాసు, మార్చి 7

[ప్రజారక్షణబిల్లుపై మద్రాసు కౌన్సిల్లోని చర్చల వివరాలు నిన్న కొంత ఇచ్చాము. అప్పీలుకు అధికారం ఉండాలనే ఎ. కె. ఖాన్‌గారి సవరణపై చర్చ ఇంకా ఇలా సాగింది.]

ఈ సవరణను బలపరుస్తూ నారాయణస్వామి నాయుడుగారు ఇల్లా అన్నారు:

"న్యాయశాఖను నరివాలనా శాఖను విభజిస్తామని ఒక మూల చెప్తూనే కాంగ్రెసు ప్రభుత్వం ఈ మాదిరి పిల్లి మొగ్గలు వేయడం ఆశ్చర్యం."

సవరణలన్నీ అయినాక బిల్లుయొక్క జీవితకాలాన్ని నిర్ణయించే మొదటి నిబంధన నెత్తుకున్నారు.

ఏడాదికాలం ముగిసినాక చట్టం జీవితం పొడిగించాలంటే శాసనసభ అంగీకారం పొందాలని నారాయణస్వామి నాయుడుగారు సవరణ ప్రతిపాదించారు. ఈశాసనసభ తనకున్న అధికారం వదిలిపెట్టరాదని హెచ్చరించారు.

ఆ సవరణ వోడిపోయింది.

తర్వాత బిల్లును మొత్తంగా కౌన్సిల్ ముందు పెట్టారు. వెంటనే ఉప్పి సాహెబ్ దానిని వ్యతిరేకిస్తూ ఇల్లా చెప్పారు:

"రాష్ట్రంలో ప్రజల స్వాతంత్ర్యాన్ని అణచివేసే బిల్లుకు అనుమతి ఇవ్వలేము. నేడు రాష్ట్రంలో అధికారంలోవున్న ప్రభుత్వం నాజీ విధానాన్ని అమలుజరిపే పద్ధతులు అవలంబిస్తూంది. అఖరుకు విదేశీ ప్రభుత్వం కూడా ఇంత దురంతకమయిన నిర్బంధ శాసనాన్ని చేయలేకపోయింది."

మద్రాసు యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ బిల్లును ప్రతిఘటిస్తూ ఇలా చెప్పారు:

"మొదట నేను బిల్లు విషయములో తటస్థంగా వుండాలనుకొన్నాను. కాని, సవరణలకు పట్టినగతి, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలకు మంత్రివర్గం చూపుతూన్న ధృక్పథం చూశాక ఇంక వూరుకోలేకపోతున్నాను.

"ఎంతో ఉచితమైన సవరణలకు కూడా మంత్రి మండలి నోరు మెదపకుండా నిరాకరించడమో, లేక ఒక్కమాటలో 'నేను వ్యతిరేకిస్తున్నాను.' అని త్రోసివేయడమో చూస్తే, ఇది ప్రజాతంత్ర ప్రభుత్వమేనా అని అనుమానంగావుంది. ఇటువంటి చట్టాన్ని చూపించిన్నట్టుకూడా తన భారతీయ వ్యతిరేకోద్యమాన్ని సమర్థించుకోగలుగుతారు. ఈ విషయంలో ప్రధాని చాలా మొండిగా వ్యవహరించారు."

ప్రతికక్షిని సహించలేక పోవడం గాంధీవాదంయొక్క పర్యవసానం కాబోలు' నని నారాయణస్వామినాయుడు వ్యతిరేకించారు.

"చరిత్రలో ఈ విధంగా సర్వాధికారాలు శాసనసభ చేతినుండి పోలీసులకు వప్పచెప్పిన ఘట్టం ఇదే మొదటిది" అని డాక్టరు ఎ. కె. ఖాన్ అందించారు.

అహమ్మద్ ఇబ్రహీం బిల్లును వ్యతిరేకిస్తూ పౌరహక్కుల రక్షణకై ప్రజ్ఞలుపలికే కాంగ్రెసువాదులకు ఈ బిల్లు తలవొంపు అని అందించారు.

బిల్లును తీవ్రంగా ఖండిస్తూ రావు సూర్యనారాయణరావుగారు ఈవిధంగా హేళన చేశారు:

"మాజినీకాలంలో (గతశతాబ్దిపు ఇటాలియన్ దేశభక్తుడు) ఇటలీలో ఏయువకుడేనా నరధ్యానంతో వీధులవెంట నడుస్తుంటే ఆస్ట్రియన్ అధికార్లుఖతనిని జైలులోపారవేశేవారు. వాళ్ళు ప్రభుత్వంమీద కుట్రపన్నుతున్నారని ఈఅధికార్లభయం. ఈరాష్ట్రంలో కూడాఏనాడో వీధిన పోతూంటే ఏ పోలీసు ఈ చట్టంలోని నిబంధనల క్రింద నన్ను జైలులో పడవేసినా వేయగలుగుతాడు."

మాధవమీనన్ బిల్లును బలపరుస్తూ 1942 లో పౌరహక్కులను బలపరచని వారంతా నేడు పౌరహక్కులపై శ్రద్ధచూపడం ఆశ్చర్యం అనీ, అర్డినెన్సు వచ్చాక ఒక్కచోట అన్యాయంగా వుపయోగించబడినట్లు చూపండి అనీ బుకాయించారు.

తాను తెచ్చిన బిల్లుకు గాంధీవాదానికి ముడిపెట్టడం న్యాయంకాదనీ, తమ తమ నియోజకవర్గాల పరిస్థితులు బిల్లు తేలవసిన అవసరం కలిగించడంలేదని చెప్పిన శాసన సభ్యులు యేమీ యెరగనివారని ప్రధాని చెప్పారు. 'సలహాసంఘం' నియమించడం అంత ఔదార్యం ఎక్కడా చూపబడలేదని చెప్పారు.

తర్వాత బిల్లును ఓటుకు పెట్టారు. 21 : 14 ఓట్లతో బిల్లు నెగ్గింది.

## ఒరిస్సా రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల రాజీనామా

కటక్, మార్చి 9

కాంగ్రెస్‌సోషలిస్టులైన ఒరిస్సాకాంగ్రెసు అధ్యక్షకార్యదర్శులుమాలతీచౌదరీ,సురేంద్రనాథ ద్వివేదిగారలు తమ పదవులకు రాజీనామా యిచ్చారు.

రాష్ట్రకాంగ్రెస్ ఈరోజు వారి రాజీనామాలను అంగీకరించింది.

## సంస్థాన ప్రజామండలి అధ్యక్షపదవికి పోటీ

### డాక్టరు పట్టాభి ఉపసంహరణ

న్యూఢిల్లీ, మార్చి 9

గ్వాలియర్‌లో ఏప్రియల్ 15 న జరుగబోయే అఖిలభారత సంస్థాన ప్రజామండలి మహాసభకు అధ్యక్షుడుగా సూచించబడిన 6 గురిలో డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు తమ పేరును ఉపసంహరించుకుంటూ నేడు ఒక ప్రకటన చేశారు.

## కాంగ్రెస్ అధ్యక్షులు కృపలానీ ప్రకటన

### కాంగ్రెస్ పార్టీలో మెజారిటీ లేదు కాబట్టే రాజీనామా

మద్రాసు, మార్చి 10

కాంగ్రెసు అధ్యక్షుడు పత్రికా విలేఖరులతో ఇలా చెప్పారు:

"మదరాసు ప్రధాని ప్రకాశంగారు తన ప్రధాన పదవికి రాజీనామా ఇచ్చారు. దానితోపాటు మిగతమంత్రుల రాజీనామా పత్రాలుకూడ నా కందినవి."

ఈ రాజీనామాలు ఖాయమేనా అని విలేఖరులు అడగ్గా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇలా అన్నారు:

"ప్రకాశంగారు ఎందుకు రాజీనామా యిచ్చారంటారా? కాంగ్రెస్ అసెంబ్లీపార్టీలో ఆయనకు మెజారిటీ లేదు కాబట్టే."

మరో ప్రశ్నకు జవాబిస్తూ, కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశాన్ని పిలువలేదని కృపలానీగారు చెప్పారు. కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ ఐక్యంగా పనిచేస్తే తాను సంతోషించుతానన్నారు. వివిధ గ్రూపులను ఐక్యపరచడానికి మీరేమి చేశారని ప్రశ్నించగా ఆ విషయం ఆ గ్రూపులకే వదలివేశానని చెప్పారు. ఐక్యత కావాలన్న సూచనతో తన పని తీరిందన్నారు. రాజీ విషయం అంతా ఆయా గ్రూపులకు సంబంధించినదని అన్నారు. పైనుంచి ఐక్యత రుద్దలేమనీ, తాను ప్రత్యేకంగా ఏ పరిష్కార మార్గమూ సూచించలేదనీ అన్నారు. ఐక్యంగమ్మని తాను సూచించినా ఇంతవరకు ఆ ఐక్యత ఏర్పడలేదని కృపలానీగారు చెప్పారు. అట్టి ఐక్యత త్వరలో కల్గాలని ఆశించుచున్నానని అన్నారు.

### తొలి వార్తలు

మదరాసు మంత్రివర్గ సంక్షోభం విషయమై విచారణ జరిపి నిర్ణయం చేసేందుకు కాంగ్రెసు అధ్యక్షుడు కృపలానీ, కార్యదర్శి శంకర్రావుగారలు విమానంలో నిన్న సాయంత్రం మదరాసుకు వచ్చారు. ఇక్కడి కాంగ్రెసు నాయకులతో, మంత్రులతో, ప్రధానితో సంప్రతింపులు జరిపారు.

కాంగ్రెస్‌నాయకుల నిర్ణయానికి బద్ధుడుగా ఉంటానని ప్రకాశంగారు తెలిపారట. తన్ను రాజీనామా ఇవ్వమన్నా సరే, లేక మంత్రివర్గాన్ని పునర్నిర్మించమన్నా సరే, తాను సిద్ధమేననికూడ చెప్పాడట.

ప్రభుత్వం ఏర్పరచాలనుకోవడం [illegible] రణమైనది.

"ప్రతిమతంయొక్క హక్కులను [illegible]ర్యాలను మా జీవితాలనైనా ఒడ్డి [illegible]తాము. కాని ఒకమతం పెత్తనాన్ని [illegible]రచే ఉద్దేశంతో ప్రభుత్వాన్నినిర్మించే ప్రయత్నాలను మా శక్తికొలదీ నిరోధిస్తాము.

"ఇవన్నీ తెలిసీ ఈప్రమాదకర చర్యలను పూనుకునేవారు దేశానికి, తమకు నష్టం [illegible]గించుకుంటున్నారు.

"పంజాబులోని సమస్యలు కేవలం [illegible] సంబంధమైనవికావని భారతదేశభవిష్యత్తుకు ప్రధానమైనవని జ్ఞాపకం చేస్తున్నాము. [illegible] స్థాపనకై మేము విజ్ఞప్తి చేస్తున్నాము. ఆ శాంతి స్థాపనకు బల సంపన్నమైన [illegible] అవసరం."

ఈ ప్రకటనలో సర్దార్ ఉజ్వలసింగ్, లాలా భీమసేనసాచార్, సర్దార్ స్వర్ణసింగ్ మొదలైన కాంగ్రెస్ అకాలీ ప్రముఖ నాయకులు సంతకం చేశారు.

### మతసామరస్యానికి గజన్‌ఫరాలీఖాన్ విజ్ఞప్తి

ఈరోజు గుజరాత్‌లో జరిగిన బహిరంగ సభలో తాత్కాలిక ప్రభుత్వ సభ్యుడు గజన్‌ఫరాలీ మాట్లాడుతూ ఇలా అన్నాడు:

"మంత్రివర్గ నిర్మాణాన్ని అరికట్టేందుకు కొందరు ప్రదర్శనాలు ఆరంభించారు. అందుతో కొట్లాటలు, రక్తపాతం, ధనప్రాణ నష్టం ఆరంభమయ్యాయి. వీనితో రాజకీయ సమస్యలేవీ పరిష్కారం కావు. ఏ పార్టీ కూడ లాభించదు."

## 'పాకిస్థాన్ ఒప్పుకోవడమే సంప్రతింపులకు దగ్గర'

### కాంగ్రెసు తీర్మానంపై లీగు ధోరణి

బొంబాయి, మార్చి 9

అఖిలభారత ముస్లింలీగు కార్యవర్గ సభ్యుడు, తాత్కాలిక ప్రభుత్వ సభ్యుడు అయిన చుంద్రిగర్ కాంగ్రెస్ వర్కింగు కమిటీ తీర్మానంపై ఇలా అన్నారు:

"ముస్లింలీగుకు కాంగ్రెస్ చేసిన కొత్త ప్రతిపాదనను సమాలోచించేందుకు ముస్లింలీగు కార్యవర్గం సమావేశం కావలసిన అగత్యం లేదని నా భావం.

"కాంగ్రెస్ తనచేత గురిపెట్టిన పిస్తోలును పట్టుకొని సంప్రతింపులకు ఆహ్వానిస్తున్నది, ముస్లింలీగు ప్రతినిధులను కాంగ్రెస్ ప్రతినిధులతో కలుసుకొమ్మని కోరుతున్నది. కాని ఇందుతోపాటే అదే తీర్మానంలోనే కేంద్రప్రభుత్వం మంత్రివర్గంలాగా సంపూర్ణ అధికారాలతో, బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టపరచింది.

"ఇప్పుడు పదికోట్ల ముస్లింలకు ప్రాతినిధ్యంలేని రాజ్యాంగ నిర్మాణసభ కార్యక్రమాన్ని బ్రిటిష్ ప్రణాళిక ప్రకారం కొనసాగించాలంటున్నది.

"కాబట్టి లీగు కాంగ్రెసు చేసిన కొత్త ప్రతిపాదన అసలుదేదానివల్ల ఏ కొత్త పరిస్థితి ఏర్పడలేదు. దానిని ఆలోచించేందుకు లీగు కార్యవర్గం జనరల్ కౌన్సిల్ సమావేశం కావలసిన అవసరంలేదు.

"పాకిస్థాన్ ప్రాతిపదికపై లీగుతో రాయబారాలు నడిపేందుకు కాంగ్రెస్ అంగీకరించనంతవరకు ఆహ్వానాలన్నీ వ్యర్థమవుతాయి."

## పంజాబు లీగుమంత్రివర్గంతో కాంగ్రెసు సహకారం చేయదు

లాహోరు, మార్చి 8

పంజాబు కాంగ్రెస్‌నాయకులు, అకాలీ (సిక్కు)నాయకులు కలిసి ఈక్రింది సంయుక్త ప్రకటన చేశారు:

"ఏ రూపంలోగాని పాకిస్థాన్‌కు మేము వ్యతిరేకులం. కాబట్టి మంత్రివర్గ నిర్మాణంలో ముస్లింలీగుకు ఏ కొంత సహకారం కాని, ఎలాంటి పరిస్థితుల్లోనూ చేయము.

"మెజారిటీగల కొయలిషన్ ప్రభుత్వం రద్దుపరచి, కేవలం ఒక మతానికిచెందిన

## 'రాజ్యాంగసభలో లీగు చేరాలి'

### షియా మహాసభ విజ్ఞప్తి

లక్నో, మార్చి [illegible]

షియా రాజకీయ మహాసభ కార్యవర్గం సమావేశమైంది. రాజ్యాంగ నిర్మాణసభలో లీగు పాల్గొని, బ్రిటిష్ ప్రణాళిక ప్రకారం పనిచేయవలసిందని వీరు తీర్మానించారు. అట్లీ ప్రకటనకు సంతోషాన్ని వెలిబుచ్చారు.

## మార్చి 11 పాకిస్థాన్ వ్యతిరేకదినోత్సవం

### కార్యాచరణసంఘ ప్రకటన

లాహోరు, మార్చి [illegible]

పాకిస్థాన్ వ్యతిరేక కార్యాచరణసంఘ అధ్యక్షుడు ఇలా ప్రకటించాడు:

మార్చి 11 వ తేదీ పంజాబంతటా పాకిస్థాన్ వ్యతిరేకదినోత్సవం జరపాలి. పూర్తిగా హర్తాళ్ జరపాలి. శాంత సభలలో పాకిస్థాన్‌ను నిరోధిస్తామని ప్రతిజ్ఞ తీసుకోవాలి.

"ఇప్పుడున్న పరిస్థితులలో ఊరేగింపులు బహిరంగసభలు జరుపరాదు. పూర్తి అహింసను పాటించాలి."

Microfilmed from photocopy

ప్రజాశక్తి

1947 మార్చి 11 : మంగళవారం

## పార్లమెంటు చర్చలు చర్చిల్ మొసలి కన్నీళ్లు

బ్రిటిషు పార్లమెంటులో భారత సమస్యపై జరిగిన చర్చలో సామ్రాజ్యవాది చర్చిల్ "మానవాళ్యున్నతికి అమోఘ సేవచేసిన బ్రిటిష్ సామ్రాజ్యవాద పతనాన్ని గమనించ దానికే వశతపించుచున్నాను" అని చెప్పు కొన్నాడు.

## అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నిబంధనల మార్పు

### ఆంధ్రరాష్ట్ర శాఖ హెచ్చరిక

బెజవాడ, మార్చి 9

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిలు యీ క్రింది ప్రకటన చేస్తూంది

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ రిజీయనల్ కమిటీని, మద్రాసు రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు శాఖగా కాకుండా అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కు ప్రత్యేకశాఖగా గుర్తించవలసినదని కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రతిపాదించిన ...

## దొంగ లాభాలు రుచిమరగిన ఫ్యాక్టరీయజమానుల కొత్తజిత్తులు

### ఉత్పత్తి కొనుగోలు సంఘాలవల్ల మిల్లులు ఆడవని బెదరింపులు

బెజవాడ, మార్చి 10

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ఆర్గనైజరు, శ్రీ వ్యక్తల్ల సత్యనారాయణగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

ఉత్పత్తికొనుగోడదారుల కో-ఆపరేటివ్ సంఘాలను విచ్ఛిన్నంచెయ్యాలని, వర్తకులు, మిల్లు యజమానులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఫ్యాక్టరీ వర్కర్లమీద విరుచుకు ...

ఈ పద్ధతి బాగా సేవున్నప్పటికీ పై వంస్థలోని కొందరు స్వార్థపరుల కారణంగా ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం జరగడం లేదు. ఏలూరులోవుండే 14 రైసుమిల్లులకు వామాషాను ధాన్యం వర్తవలసి యుండగా, 4, 5. మిల్లులకు మాత్రమే ధాన్యం వస్తు చేస్తున్నారు. ఇందువల్ల తక్కిన మిల్లుల మూతబడి కార్మికులు నిరుద్యోగం పాలు కావలసి వస్తూంది ...

## సహకార సంస్థల్లో గుమాస్తాలు

### పాతవారినే తీసుకోవాలి

## కోపరేటివ్ ఉద్యోగుల అవకతవకలు

### మిల్లు కార్మికులకు నిరుద్యోగం

## గుంటూరు ఉపాధ్యాయుల బైఠాయింపు సమ్మె

గుంటూరు, మార్చి 9

గుంటూరు హిందూ కాలేజీ హైస్కూలు ఉపాధ్యాయులు ... తమ కోర్కెలను తెలియ జేయుటకు కమిటీవారికి విజ్ఞప్తిని అందజేశారు.

రెండు సంవత్సరముల పూర్తి కరువు భత్యం ఇప్పించవలయు ననియు; ... ఒకనెలజీతం బోనసు యివ్వవలయుననియు; గవర్నమెంటు స్కూళ్ళ జీతముల పద్ధతిని 1-1-47 నుండి అమలు జరుపవలయుననియు ...

## ఉపాధ్యాయులకు విజ్ఞప్తి

### రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం

## అందరు టీచర్లకు ఒకే స్కేలు ఇవ్వాలి



## ఉపాధ్యాయినులకు ప్రసూతి సెలవు

ఉయ్యూరు, మార్చి 1

ఉయ్యూరు ఫీల్డ్ ... ఉపాధ్యాయ సంఘమువారు 5-3-47 న శ్రీ డి. యస్. అంద్రూస్‌గారి అధ్యక్షత క్రింద సమావేశమై ఈ క్రింది తీర్మానాలు చేశారు.

మన మద్రాసు ప్రభుత్వమువారు యిటీవల ప్రకటించిన మూతన స్కేళ్ళు ప్రకటన ఉపాధ్యాయులకు సంతృప్తి నర్పుటలేదు గాన ఈ స్కేళ్ళపై తమ పూర్తి అసమ్మతిని తెలుపుచున్నారు. స్కేళ్ల మిక్కిలి తక్కువవనియు, కనీసము ఉపాధ్యాయునకు రూ 50 లకు తక్కువ ...

## రైతు సేవకులపై సెక్యూరిటీ కేసు

సోంపేట, మార్చి 6

ఈనెల 4 వ తేదీ సోంపేట తాలూకాలో 16 మంది రైతుసంఘ కార్యకర్తలు అరెస్టు చేయబడినారు. వీరిలో 12 మంది తాలూకా రైతుసంఘానికి చెందినవారు. 4 సోషలిస్టు కాంగ్రెసుకు చెందినవారు. అరెస్టయినవారిలో ఒకరైన మాదిని రామన్నగారు ఆరు మాసాల నుండి ఉయ్యారితో పీడింపబడుతూ ఇల్లు కదలలేక అతి బలహీన స్థితిలో వున్నారు. వీరందరిపైన 107 వ సెక్షన్ క్రింద కేసు పెట్టారు. ఈ విషయంలో తాలూకా కాంగ్రెస్ సంఘం రెవెన్యూ మంత్రికి ఒక టెలిగ్రాం యిచ్చినట్లుకూడా తెలుస్తోంది.

## డిటెన్యూలను విడుదల చేయాలి

## చెరుకుపల్లి శెంటరులో

## పశ్చిమ గోదావరిజిల్లా యువజన మహాసభ

## ఉండి ఫిర్కా కౌలుదార్ల మహాసభ

11—3—47 రాత్రి 9 గం॥

బందరులో

## వల్లూరి వీరచరిత్ర

## రేషన్‌డిపోల్లో తిండిగింజలు దొరకక పేదల పస్తులు

### వెంటనే ధాన్యం అందించాలని ప్రజల ఆందోళన

చెన్నూరు, మార్చి 7

నెల్లూరుజిల్లా చెన్నూరు గ్రామములో 7000 మంది ప్రజలున్నారు. వీరిలో సుమారు 6000 మంది బీద రైతులూ, బీద కూలీలు.

యిప్పటికి వారంరోజులమంది గ్రామ రేషన్ షాపులలో ధాన్యంలేదు ...

... కార్లతో సంప్రదించి చేయగల్గినదంతా చేస్తామన్నారు.

మద్రాసుప్రధానికి, రివిన్యూబోర్డుకు, జిల్లా కలెక్టరుకు, జిల్లారేషనింగుఆఫీసరుకు ఆహార పరిస్థితిని గూర్చి తంతులు ఇవ్వబడ్డాయి.

## బ్లాక్ మార్కెట్‌కు అధికారుల ప్రోత్సాహం

## రేషన్ కార్డులలో ఏ. బి. సి. క్లాసుల రద్దు

### గూడూరు ప్రజల విజయం

## మెట్టగ్రామాల ప్రజలకు ధాన్యం కావాలి

## తిరువునివారణకు ప్రభుత్వం తోడ్పడాలి

## తిండికిలేని ప్రజలపై గ్రామ కరణం కక్ష

వరికైనపల్లి తాలూకా ... రేషన్ డిపోకు ఒక నెలరో ... సరిగా సప్లయిఅవడంలేదు, ... దినములకుకూడా సరిపోని ... కందుతోంది. ... ధాన్యం రెండుసెల్లనుండి ... మిగ్రమ కార్డులుగలవారు ... లోనగుచున్నారు.

వారంరోజులనుండి సుమారు ... దొలు ఒంటిపూట భోజనముతో ... కున్నారు, తన డిపోరద్దుచేయింద ... గ్రామంలో ధాన్యం విరివిగా ...

## ధాన్యం ధరల తగ్గింపు రైతుకు నష్టం

## సహకార సంఘంలో అక్రమాలు

## ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రకటన

# విభజనే శరణ్యమని కాంగ్రెస్ నాయకుల భావం

## పంజాబు తగాదాకు బ్రిటిష్ కుట్రలు

### వర్కింగ్ కమిటీ తీర్మానాల ఆంతర్యం

(మా ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 9

కాంగ్రెస్ వర్కింగుకమిటీ పంజాబును విభజించాలని తీర్మానించడానికి కారణ మేమిటో మా ప్రత్యేక విలేఖరి ఇలా వివరిస్తున్నారు:

పంజాబును, బెంగాలును హిందూ-ముస్లిం జనాభా అధిక్యతననుసరించి విభజించాలన్న నిర్ణయానికి కాంగ్రెస్ వచ్చింది. బెంగాలును ప్రత్యేకించి విభజించాలని తీర్మానంలో లేకపోయినప్పటికీ, కాంగ్రెస్ నాయకులు బెంగాలునుకూడ విభజించాలనే పర్యవసానంగా చెబుతున్నారు. విభజన అనే సమస్య వచ్చినప్పుడల్లా పంజాబును, బెంగాలును ఒకే దృష్టితో కాంగ్రెస్ నాయకులు పరిశీలిస్తున్నారు. బెంగాలు కాంగ్రెస్ నాయకులతో చర్చించేవరకు, బెంగాల్ విభజనను గూర్చి తీర్మానంలో అపాలని అన్నారు.

బాధ్యతగల కాంగ్రెస్ వర్గాలద్వారా నేను [illegible] గలిగిన [illegible] బెంగాలు [illegible] మొదటవచ్చిన మతకలహాలు. పంజాబు వరిస్థితులు [illegible] ఇటీవల జరుగుతున్న [illegible] భారత దేశ [illegible] ముస్లిం తగాదాలను తీర్చ [illegible] న్నారట.

బెంగాలు [illegible] లోని హిందూ జిల్లా [illegible] వేరువరచే అవకాశం ఏర్పడితే, [illegible] తగ్గిపస్తాదని. కాంగ్రెస్ [illegible] దిగవచ్చునని [illegible] అయినప్పటికి కాంగ్రెస్ [illegible] సమాధానం విషయమై ఏ కాంగ్రెస్ [illegible] రచటం లేదు.

[illegible] రాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రి వర్గం [illegible] వర్కింగుకమిటీ [illegible] సిగు అందో ళన నడుస్తున్నది. సిగ్కు అందోళన ఇంకా వ్యాపించవచ్చునని పంజాబు పరిస్థితికూడ ఆ రాష్ట్రంపై ప్రతిబింబించవచ్చునని వీరు అనుమానపడుతున్నారు.

గ్రహించడం లేదు. ఇదంతా బ్రిటన్ చీల్చి పాలించే సూత్రాన్నిబట్టే జరుగుతున్నదని వీరు తెలుసుకోవడంలేదు.

సిగు ఉద్యమం సాగుతున్న రోజుల్లోనే మతకలహాలను రెచ్చగొట్టాలని చూచిన బ్రిటిష్ నిరంకుశోద్యోగులు, తివానా రాజీనామాతో రెచ్చగొట్టగల్గారు. వీనిని గ్రహించలేదు. కాబట్టే "కేవలం ఉన్నతాధికారుల్లోని కొందరు" ఇలా చేశారనిమాత్రమే వర్కింగుకమిటీ చెప్పింది. ఈ "ఉన్నతాధికారులు" అనే మాటకు హిందూస్తాన్ టైమ్సు వైస్రాయి, గవర్నర్, బవరల్లాఖాన్ అని వ్యాఖ్యానించింది.

ఇంకా కాంగ్రెస్ నాయకులకు బ్రిటన్‌పై భ్రమ పోలేదు. కొత్త వైస్రాయి మౌంట్‌బాటన్ వస్తూనే తాత్కాలిక ప్రభుత్వాన్ని బాధ్యతాయుతమైన మంత్రివర్గంగా ఏర్పరుస్తాడని, ఇందుకు అంగీకరించకపోతే లీగు పక్షులను వెళ్ళిపొమ్మంటాడని వీరుభావిస్తూనే ఉన్నారు.

## పంజాబు కొట్లాటల్లో

### కాల్పులు, మంటలు, శవాలు

### ఇప్పుడు కొంత శాంతిస్థితి

లాహోరు, మార్చి 9

సరిహద్దురాష్ట్రంలోని హజారాజిల్లోనుండి కొందరువచ్చి ముర్రీ ప్రాంతంపై దాడి చేశారు. జక్కాగల్లీ, ఘరాగల్లీ రూపా అనే బజార్లను కాల్చివేశారని అధికార ప్రకటన వెలువడింది.

సుప్రసిద్ధమైన తక్షశిల పూర్తిగా ధ్వంసమయింది.

ముల్తాన్ దగ్గరి గ్రామాలలో దోపిడీలు తీవ్రంగా సాగుతున్నవి. అక్కడికి రెండు దళాల మిలిటరీని పంపారు. దక్షిణ భారత దేశంనుండి కొన్ని సేనలను లాహోరుకు తెప్పిస్తున్నారు. నాలుగురోడ్లని గీరంగాలను తెంచివేయడం జరుగుతున్నది. పట్టణమంతా కొంతసేపు పొగలు క్రమ్మినవి.

### లాహోరులో

ఈరోజు కేవలం నాలుగుచోట్లనే పొడుచుకోవడం జరిగింది. మట్టీవవారి రెడ్‌షర్టు వాలంటీర్లు అయిదువందల కుటుంబాలను కాపాడారు. వాళ్లువేరే ప్రయాణీకులను ఇళ్లకు సురక్షితంగా చేర్చారు.

### డాక్టర్ కిచులూకు దెబ్బలు

పంజాబు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ కిచ్లూ ముల్తాన్‌కు వెళ్ళగా అక్కడ కొట్లాటలలో దెబ్బలు తగిలాయి. ఇప్పుడాయన కోలుకొంటున్నాడు. పట్టణంలో ఆం.ప్రై. విలేఖరి మధ్యాహ్నం తిరుగ ఇలా తెల్పుతున్నాడు:

"కొన్ని బజారులు బుగ్గి అయిపోయాయి. క్వెట్టా భూకంపంకన్నా ఎక్కువ నష్టపడిందని కొందరుచెప్పారు. మిలిటరీ కాల్చివేసిన మనుష్యులు, కొట్లాటలలో బూడి అయిన శవాలు కుప్పలుగా పడి వున్నవట.

### అమృతసర్‌లో

### మిలిటరీ కాల్పులు

రాత్రంతా అమృతసర్‌లో మిలిటరీ గస్తీ తిరిగింది. దొంగ కర్ఫ్యూ సమయంలో మిలిటరీ బయటకు వచ్చినవారిని కాల్చివేసింది. మొత్తం ఏ వ్వ టికి చావులు మూడు. 150 మంది ఆసుపత్రిలో వున్నారు.

## ఖిజర్ రాజీనామాకు వేవెల్, గవర్నర్ ప్రోద్బలం

పంజాబు కొయిలిషన్ ప్రభుత్వం పడిపోవడానికి ఉన్నతాధికారులు కొందరు కారణమని మాత్రమే వర్కింగుకమిటీ తీర్మానంలో ఉంది. కాని అందులో స్పష్టంగా బ్రిటిష్‌కుట్రలను ఖండించడంకాని కెబినెట్ పాలసీను ఖండించడంకాని జరగలేదు.

అయినప్పటికి కాంగ్రెసు నాయకులు ఖిజర్ హయత్‌ఖాన్ తివానా రాజీనామాకు బ్రిటిష్ ఉద్యోగుల కుట్రలే కారణమనే విశ్వాసం వుంది.

ఖిజర్ తివానా రాజీనామాకు కొన్నిరోజుల ముందే వైస్రాయి వేవెల్ కార్యదర్శి లాహోరుకు వెళ్ళినప్పుడు, గవర్నరు హూకుం ప్రకారమే తివానా రాజీనామా ఇచ్చారట. అతను [illegible] మంత్రులతో ఆలోచించనైనా లేదు. ఇంకొకరికి తివానా రాజీనామా కేంద్ర [illegible] బవరల్లాఖాన్ స్వయంగా [illegible] ఇవ్వటి మూలంగా వేవెల్, [illegible] గవర్నరుద్వారా ఈ తతంగమంతా [illegible] కాంగ్రెసువర్గాలు విశ్వసిస్తున్నారు.

### అట్లీ ప్రకటనలోని కుట్రలను గమనించలేదు

ఇండియా కాంగ్రెస్ నాయకులు అట్లీ ప్రకటనలోని కుట్రలే ఇందుకు కారణమని

## మాస్కోకు విదేశాంగ మంత్రులరాక

### జర్మనీ శాంతిఒడంబడికపై చర్చలు ప్రారంభమౌతాయి

మాస్కో, మార్చి 9

జర్మనీతో శాంతి ఒడంబడికను నిర్ణయించడానికి రేపు పదవతేదీన మాస్కోలో విదేశాంగమంత్రుల సమావేశం ప్రారంభమవుతుంది.

బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్ నిన్ననే వచ్చాడు. అమెరికావిదేశాంగమంత్రి జనరల్ జార్జి మార్షల్, ఫ్రెంచి విదేశాంగమంత్రి బిడాల్ ఈ వేళ చేరుతున్నారు. సోవియటు విదేశాంగ సహాయమంత్రి విషిన్‌స్కీ వీరి కందరికి స్వాగతమిచ్చాడు.

అతిప్రధానమైన సమావేశం నియప్రదమవుతుందనేనమ్మకం తమకుందని అమెరికా ఫ్రెంచి విదేశాంగ మంత్రులు ప్రకటనలు చేశారు.

### వివిధ ప్రభుత్వాల ధోరణి

జర్మనీ విషయంలో ఈ నాలుగు రాజ్యాల వైఖరి ఇది—

జర్మనీని ఏకఖండంగా గుర్తించి బలమైన ప్రజాతంత్ర కేంద్ర ప్రభుత్వాన్ని స్థాపించాలని సోవియటు వైఖరి.

జర్మనీని కొన్ని స్వపరిపాలక రాష్ట్రాలుగ విభజించాలని బ్రిటన్, అమెరికా ఫ్రాన్సుల ధోరణి

జర్మనీ పునర్నిర్మాణం విషయంలో పోట్సుడం నిర్ణయాలనే ప్రాతిపదికగా తీసుకోవాలనీ, యుద్ధకృషికి ఉపయోగపడగల పెద్ద పరిశ్రమలను నిర్మూలించాలనీ, గుత్త వ్యాపార సంస్థలనూ, జమీందారీలనూ రద్దు చేయాలనీ సోవియటు పట్టుదల.

నాజీ దురాక్రమణ ఫలితంగా నష్టపడిన ఫ్రాన్సు మొదలైన దేశాల పునర్నిర్మాణ సమస్య ఎలావున్నా, జర్మనీని యూరప్ అంతటికీ ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా తిరిగి నిర్మించాలని బ్రిటన్, అమెరికా ప్రభుత్వాల ధోరణి. వెనుకటి నాటి గుత్త వ్యాపార సంస్థలనూ, జమీందారులనూ దాగా బలపరుస్తున్నారు. పోట్సుడం నిర్ణయాలు రద్దుకావాలంటున్నారు. ఈ విషయంలో ఫ్రాన్సు వీటితో ఏకీభవించడంలేదు.

జర్మనీని ఏకఖండంగా ఉండాలా, లేక అనేక స్వపరిపాలక రాష్ట్రాలుగా విడదీయాలా అన్న విషయాన్ని జర్మన్ ప్రజాభిప్రాయాన్ననుసరించి (ప్లెబిసైటు ద్వారా) నిర్ణయించాలని జర్మనీలోని సోషలిస్టు యూనిటీపార్టీ (సోషలిస్టు-కమ్యూనిస్టుపార్టీల సమ్మేళనం) మొదలైన ప్రజాపక్షాలు ఆందోళన చేస్తున్నాయి.

## యుద్ధమో సుస్థిర శాంతో తేల్చగల సమావేశం

### హెన్రీవాలెస్ లేఖ

లోగడ అమెరికా మంత్రివర్గ సభ్యుడుగా ఉండిన హెన్రీవాలెస్ ఈ సమావేశాన్ని గురించి ఇలా రాశాడు:

"ఇది చాల చరిత్రాత్మక సమావేశం. దీని విషయం సుస్థిరశాంతిని ప్రసాదించ గలదు. ఇది భగ్నమయితే మరొక ప్రపంచ యుద్ధం ప్రారంభించక తప్పదు.

"మరొక యుద్ధాన్ని దృష్టిలో పెట్టుకొనే వివిధ ప్రభుత్వాలీ సమావేశంలో పాల్గొంటే ఇది భగ్నంకాక తప్పదు. యూరప్ ప్రజల శాంతికాంక్షను మనసులో ఉంచుకొంటే విజయం తప్పదు."

### రావల్పిండిలో

మిలిటరీ వచ్చిన తర్వాత కొంత శాంతి ఏర్పడింది. అయినా కొన్నిచోట్ల కొట్లాటలు జరిగాయి.

ప్రక్కనున్న గ్రామాలలో పరిస్థితి విషమించింది. రావర్ అనేచోట చాలమందికి దెబ్బలు తగిలాయి. ముర్రిలో 60 ఇళ్ళూ, 3 హోటళ్ళు, ప్రివేటి ఎస్టేటు దగ్ధమయ్యాయి.

## హత్యాకాండ సాగించు మతాన్ని ఉద్ధరించలేరు

### ప్రార్థనా సభలో గాంధీజీ ఉపన్యాసం

పాట్నా, మార్చి 9

నిన్న సాయంకాలం ప్రార్థనానంతరం ఉపన్యసిస్తూ గాంధీజీ ఈ విధంగా చెప్పారు:

"రెండురోజులక్రితమే ముస్లింల ఇళ్ళను దోచుకున్నారనే నేరారోపణ నాముందు ఒక ముస్లిం పెట్టాడు. ఎ.తో విచారించదగ్గ విషయం ఇది. రెండు పక్షాలవారిమధ్య ఐక్యత ఉద్రేకం పశ్చాత్తాపం ఇంకా ఏర్పడ లేదనడానికిది ఒక నిదర్శనం.

"బీహార్ హిందువులను,విమర్శించరాదని వారు తమ కర్తవ్యాన్ని నిర్వహించారని నాకు యెవరో తంతి పంపించారు. వాకి హెచ్చరిక పంపిన పెద్దమనిషి భారతదేశానికిగాని, హిందూ మతానికిగాని సేవ చేయడంలేదని నా విశ్వాసం.

"మీరు మోసపడవద్దు. ఎక్కడో జరుగుతూన్న తప్పులతో మన తప్పులను సమర్థించుకోవద్దు. ఎప్పుడూ మంచినే అనుకరించండి.

"ముస్లింపీడితుల సహాయానికై దండిగా నిధి యివ్వండి. ఆ నిధికి హిందువులే దానం చేయాలి అది వారి పశ్చాత్తాపానికి గుర్తు కాగలదు."

### నిర్శనవ్రతంవార్త నిజంకాదు

గాంధీజీని ఒకరు ఆయన నిరశనవ్రతం పట్టబోతున్నారని పత్రికలలో వచ్చినవార్త నిజమాయని అడిగారు. అటువంటిసంకల్పం తనకులేదని గాంధీజీ చెప్పారు.

నేటి మధ్యాహ్నం బీహార్‌రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ, జిల్లా కాంగ్రెసుకమిటీ అధ్యక్షుల సమావేశం జరిగింది. దానిలో గాంధీజీ పాల్గొన్నారు.

### నిధికి సహాయం ఇవ్వండి

నేటి సాయంకాలం మరల ప్రార్థనానంతరం గాంధీజీ విరాళాలకొరకు విజ్ఞప్తిచేస్తూ ఈ విధంగా ఉపన్యసించారు:

"హత్యాకాండలో పాల్గొనవారికి కర్తవ్యం నిర్దేశించడం ఈరోజున నా ఉపన్యాసపు ఉద్దేశం. తప్పుడు పనులు చేసిన వారి చర్యలు ఎంత దుష్ఫలితాలనిస్తాయో వారికి నచ్చచెప్పడం మొట్టమొదటిపని. దేశానికిగాని, మతానికిగాని వారి చర్యలు నష్టం చెప్పాలి. తమరుచేసిన దౌర్జన్యాలకి బహిరంగంగా ప్రజలముందు పశ్చాత్తాపం వెలిబుచ్చేటట్లు ప్రోత్సహించాలి. అపహరించిన అస్తులను, స్త్రీలను వారి ఇండ్లలో వప్పచెప్పాలి.

"హృదయంలో మార్పు కావనాల వలన కలగదు."

### ముస్లిం స్త్రీలను పంపెయ్యండి

7 వ తేదీన ప్రార్థనానంతర సభలో గాంధీజీ తప్పుచేసినవారు పశ్చాత్తాపం పొందాలని హెచ్చరించి ఇలాగ చెప్పారు:

"బీహారు తులసీదాసు జన్మదేశం. ఆ దేశములో [illegible] జరగడం చాల [illegible] కరము.

"హిందువుల [illegible] పెట్టుకొన్న ముస్లిం స్త్రీలను తిరిగి ఇచ్చివేయండి. తప్పు చేసినవాళ్ళు బహిరంగంగా పశ్చాత్తాపం వెలిబుచ్చడం న్యాయం. అధైర్యం లేకపోయినా స్త్రీలను వాళ్ళ బంధువులకు వొప్పచెప్పడములో భయపడవలసిలేదు. బీహారులో కోట్ల రూపాయల సొత్తుహరించబడినట్లు విన్నాను. సొత్తు ఎంతపోయినా పోయిందే. అదిలెక్కకాదు. ఆ నష్టాన్ని తీర్చివేయడం అవసరము. బీహారు ప్రజలు ఈ పని చేయగలరని నా విశ్వాసం. తులసీదాసు బోధించిన రామాయణ అదే."

## చాంద్‌పూర్‌లో పోలీసు కాల్పులు

చాంద్‌పూర్, మార్చి 9

చాంద్‌పూర్‌లో హవార్‌దార్ ప్రాంతంలో పోలీసులు కొందరిని అరెస్టు చేయడానికి వెళ్ళారు. కాని గ్రామస్థులు వారిని అరెస్టు చేయకుండా నిరోధించారనీ, పోలీసులు కాల్చారనీ తెలుస్తూంది. కాల్పులవలన ఒకరు మరణించారు, చాలమంది గాయపడ్డారు.



Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Mogholrajapuram, Bezwada.

END OF ISSUE